
# సూర్య


నేటి దినపత్రిక

www.suryaa.com


18 వ వసంతంలోకి

మెదక్



సంగారెడ్డి



సిద్దిపేట


శుక్రవారం 3 జనవరి 2025


# సూర్య ...... క్యాలెండర్ ఆవిష్కరించిన

## : వైద్య ఆరోగ్యశాఖ మంత్రివర్యులు దామోదరం రాజనర్సింహా



సంగారెడ్డి, మేజర్ న్యూస్ ప్రతినిధి : నూతన 2025 సంవత్సరానికి సంబంధించిన సూర్య తెలుగు నేటి దిన పత్రిక తెలుగు క్యాలెండర్ ను ఉమ్మడి మెదక్ జిల్లా బ్యూరో ఇంచార్జి సీలంకోటి సురేందర్ ఆధ్వర్యంలో రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ, సైన్స్ అండ్ టెక్నాలజీ మంత్రి దామోదర్ రాజనర్సింహా చేతుల మీదుగా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అక్షరాలను నిర్భయంగా రాస్తూ, అటు ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా నిలుస్తూ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రజలకు తెలియజేస్తూ ,సమాజం కొరకు ప్రజలతో కలిసి మెలసి ఉంటూ నేనున్నానని వారికి భరోసా ఇచ్చి అండగ నిలుస్తున్న సూర్య నేటి దిన పత్రిక మరింత అభివృద్ధి చెందాలని అభినందించారు. అంతకుముందు రాష్ట మంత్రికి సూర్య నేటి దిన పత్రిక సభ్యులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మండల పాత్రీకేయులు బొయిని శ్రీనివాస్, ఫయాక్ తదితరులు ఉన్నారు.



## రాష్ట్ర స్థాయిలో సిల్వర్ మెడల్ సాధించిన రష్మిత రెడ్డి




మిగతా 5లో


# బిఆర్ఎస్ పాలనలో ప్రజాధనం వృధా ఎమ్మెల్యే సంజీవరెడ్డి



నారాయణఖేడ్ మేజర్ న్యూస్ :గత బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజాధనాన్ని వృధా చేసి పనికిరాని ప్రాజెక్టులు కట్టిందని నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్.పి సంజీవరెడ్డి మండిపడ్డారు గురువారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు 17వేల కోట్ల మిగులు బడ్జెట్ తో రాష్ట్రాన్ని అప్పగిస్తే బిఆర్ఎస్ పదేళ్ల పాలనలో ఏడున్నర లక్షల కోట్ల అప్పులు పాలు చేసిందన్నారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆనంద్ స్వరూప్ శేట్కర్ మున్సిపల్ వైస్ చైర్మన్ దారం శంకర్ సెట్ సీనియర్ నాయకులు వినోద్ పాటిల్ రమేష్ చౌహన్ తదితరులు పాల్గొన్నారు.



# క్యాలెండర్ కటింగ్ ఆవిష్కరించిన కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి



రామచంద్రాపురం మేజర్ న్యూస్ : భారతి నగర్ డివిజన్ ఏం ఐ జి కాలనీ లో గల సీనియర్ సిటిజన్స్ భవన్ లో తెలంగాణ ఆల్ పెన్షనర్స్ ఒ రిటైర్డ్ పర్సన్స్ అసోసిషన్ వారు ఏర్పాటు చేసిన 2025 వ సంవత్సరం డైరీ ఆవిష్కరణ కార్యక్రమం లో పాల్గొన్న కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి .అనంతరం నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించారు .వారు మాట్లాడుతూ గత ప్రభుత్వం లో ఆర్థిక వెనుకబడిన సుమారు 241 భేల్ రిటైర్డ్ ఉద్యోగులకు పెన్షన్లు మంజూరు చేయడం జరిగింది అని గుర్తు చేశారు.సీనియర్ సిటిజన్స్ కు ఏటువంటి సమస్య ఉన్న వాటి పరిష్కారానికి కృషి చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమం భేల్ యూనియన్ నాయకులు రాజు నాయక్,సీనియర్ సిటిజన్స్ సభ్యులు వైకుంఠ రావు,రామ రావు,వెంకట్ రెడ్డి,దేవేంద్ర చారీ,రాధ కృష్ణ, సత్యనారాయణ ఇతరులు పాల్గొన్నారు.

## శ్రీ శ్లోక ఇంటర్నేషనల్ పాఠశాల నూతన సంవత్సర క్యాలెండరు ఆవిష్కరణ





జిన్నారం మేజర్ న్యూస్:శ్రీ శ్లోక ఇంటర్నేషనల్ పాఠశాలకు సంబంధించిన నూతన సంవత్సర క్యాలెండరును బొల్లారం మున్సిపల్ పరిధిలోని శ్రీ శ్లోక ఇంటర్నేషనల్ పాఠశాలలో కేవిఆర్ పాఠశాల , శ్లోక ఇంటర్నేషనల్ పాఠశాల కరెస్పాండెంట్ కొత్వాల్ హరి కృష్ణ రెడ్డి పాఠశాల ఉపాధ్యాయులతో కలిసి ఆవిష్కరించారు. ఈ కొత్త సంవత్సరాన్ని ఆనందంగా స్వీకరించండి. న్యూ ఇయర్ 2025 ఏడాదిలో కొత్త ఆశలు, కొత్త ఆలోచనలతో అందరూ తలపెట్టే ప్రతి పని విజయవంతం కావాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా అందరికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఖేడ్‌ను అన్ని రంగాలలో అభివృద్ధికి కృషి చేస్తా ఎమ్మెల్యే సంజీవరెడ్డి

నారాయణఖేడ్ మేజర్ న్యూస్: నారాయణఖేడ్ నియోజకవర్గం మున్సిపల్ పట్టణ పరిధిలోని చాంద్ ఖాన్ పల్లి లోని హన్మారెడ్డి సమాధి వద్ద నుండి కంగ్టి రొడ్డును కలిపే బైపాస్ పర్మిషన్ రోడ్డు ను గురువారం శంకుస్థాపన చేసిన ఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ రోడ్డు నిర్మాణం వలన నారాయణఖేడ్ పట్టణం మరింత అభివృద్ధి చెందుతుంది మరియు ఈ రోడ్డు నిర్మాణం వలన నారాయణఖేడ్ పట్టణంలో చాలావరకు ట్రాఫిక్ సమస్య లేకుండా మరియు ప్రయాణికులకు కూడా ఏలాంటి ఇబ్బందులు ఏర్పడకుండా ఉంటాయి అని ఎమ్మెల్యే సంజీవరెడ్డి అన్నారు అలాగే నారాయణఖేడ్ పట్టణంలో గత కొద్ది రోజుల



క్రితమే టియుఐఎఫ్డిసి ద్వారా 20 కోట్ల నిధులతో డ్రైనేజీ కాలువలు మరియు సిసి రోడ్ల నిర్మాణ కోసం శంకుస్థాపన చేసి పనులను కూడా ప్రారంభించడం జరిగిందని వారు అన్నారు మరియు నారాయణఖేడ్ మున్సిపల్ పట్టణాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి జరిగేలా కృషి చేస్తానని ఎమ్మెల్యే సంజీవరెడ్డి అన్నారు ఈ కార్యక్రమంలో వారి వెంట మున్సిపల్ చైర్మన్ ఆనంద్ స్వరూప షెట్కార్, మున్సిపల్ వైస్ చైర్మన్ దారం శంకర్ సెట్, మున్సిపల్ కమిషనర్



జగ్జీవన్, కౌన్సిలర్‌లు హనుమాండ్లు,రాజేష్ చౌహన్,రామకృష్ణ, వివేకానంద,సద్దాం,సయ్యద్,నర్సింలు, మండల పార్టీ అధ్యక్షులు తాహెర్ సీనియర్ నాయకులు వినోద్ పాటిల్,రమేష్ చౌహాన్, మాజీ ఎంపిటిసి పండరి రెడ్డి నియోజకవర్గ రైతు సాధన సమితి అధ్యక్షుడు జ్ఞానేశ్వర్, నారాయణఖేడ్




మున్సిపల్ పట్టణ ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# మురికి కాలువలు మరియు సీసీ రోడ్డు నిర్మాణ పనుల నాణ్యతను పరిశీలించిన ఎమ్మెల్యే



నారాయణఖేడ్ మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గం మున్సిపల్ పట్టణ పరిధిలోని 3వ వార్డులో గురువారం డ్రైనేజీ కాలువల మరియు సీసీ రోడ్డు నిర్మాణం పనుల నాణ్యతను పరిశీలించిన ఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవ రెడ్డి అనంతరం ఎమ్మెల్యే సంజీవరెడ్డి మాట్లాడుతూ డ్రైనేజీ కాలువల మరియు సీసీ రోడ్డు నిర్మాణంలో క్వాలిటీ మెయింటెయిన్ చేయాలి అని నాణ్యతలో ఏలాంటి లోపం ఉండొద్దని నాణ్యమైన సిమెంట్ మరియు ఇసుకను వడలని ఎమ్మెల్యే సంజీవరెడ్డి అన్నారు ఈ కార్యక్రమంలో వారి వెం



ట మున్సిపల్ చైర్మన్ ఆనంద్ స్వరూప షెట్కర్ ,వైస్ చైర్మన్ దారం శంకర్ సెట్, మున్సిపల్ కమిషనర్ జగ్జీవన్, కౌన్సిలర్ లు రాజేష్ చౌహాన్, మాజిద్, హనుమండ్లు, సీనియర్ నాయకులు వినోద్ పాటిల్, రమేష్ చౌహాన్ మాజీ ఎంపిటిసి పండరి రెడ్డి ఎన్ఎస్యుఏ జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ కార్యదర్శి శ్రీకాంత్ శంకర్ నాయక్ సల్ల ఒద్దీన్, కిషన్ నాయక్, జమున్సిపల్ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఏఐ టెక్నాలజీపై సిద్దిపేటలో రెండు రోజుల పాటు జాతీయ సదస్సు పాల్గొననున్న వివిధ రాష్ట్రాల పరిశోధకులు



సిద్దిపేట:మేజర్ న్యూస్: ప్రభుత్వ డిగ్రీ కళాశాల స్వయం ప్రతిపత్తి సిద్దిపేట ఆధ్వర్యంలో తెలంగాణ కౌన్సిల్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ హైదరాబాద్ సౌజన్యంతో సిద్దిపేట జిల్లా కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రెండు రోజుల పాటు జాతీయస్థాయి సదస్సు నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి.సునీత,సెమినార్ అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్.శ్రీనివాసరెడ్డి, డాక్టర్ జి.మదన్ మోహన్ లు తెలియజేశారు. ఈ మేరకు గురువారం పత్రికా ప్రకటన ద్వారా వారు వివరాలు తెలియజేశారు. ఈ సెమినార్ ను మైక్రో బయాలజీ విభాగం,కంప్యూటర్ సైన్స్ విభాగం వారు సంయుక్తంగా నిర్వహిస్తున్నారని రెండు రోజులపాటు జరిగే ఈ జాతీయ సదస్సులో వివిధ రాష్ట్రాల పరిశోధకులు వారి వారి పరిశోధనా పత్రాలను సమర్పిస్తారని తెలిపారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ లో నిష్ణాతులైన వక్తలు వివిధ అంశాలపైన ఉపన్యాసిస్తారని ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ పైన నిర్వహించే మొదటి జాతీయ సదస్సు ఇదేనని నిర్వాహకులు తెలియజేశారు. ఈసెమినార్ లో మన రాష్ట్రం నుండే కాక మధ్యప్రదేశ్, ఆంధ్రప్రదేశ్,మహారాష్ట్ర, తమిళనాడుతో పాటు వివిధ రాష్ట్రాల నుండి ప్రతినిధులు తమ తమ పరిశోధనా పత్రాలు ప్రవేశపెడతారని తెలిపారు. ఈ సేషన్లలో వక్తలు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ యొక్క తాజా ధోరణులను,పరిశోధనలో ఏఐ సాధనాలు విద్యా రంగంలో ఏఐ ప్రయోజనాలు గురించి వివరిస్తారని తెలిపారు.

# కలెక్టర్‌ను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన రెవెన్యూ సిబ్బంది

కొండాపూర్ మేజర్ న్యూస్ : ఉదయం TGTA&TGRSA సంగారెడ్డి జిల్లా శాఖ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ మరియు జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ), మరియు సంగారెడ్డి,జహీరాబాద్, నారాయణఖేడ్, ఆందోల్... రెవెన్యూ డివిజనల్ అధికారులను నూతన సంవత్సర సందర్భంగా మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది, ఈ కార్యక్రమంలో TGTA మహిళా రాష్ట్ర అధ్యక్షురాలు శ్రీమతి రాధా TGTA జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు శ్రీమతి హసీనా, నజీమ్ ఖాన్. రాష్ట్ర నాయకులు హేమంత్, TGRSA సంగారెడ్డి జిల్లా శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మర్రి ప్రదీప్, ప్రవీణ్ కోశాధికారి లింగశేఖర్, సంఘం నాయకులు శివకృష్ణ, సతీష్,అనురుద్, విజయలక్ష్మి, శీను రాజు



తదితరులు పాల్గొన్నారు.

# పత్రికా ప్రకటన

**నూతన సంవత్సరంలో అధికారులు పెట్టింపు ఉత్సాహంతో పని చేయాలి**
**: జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి**

**- ప్రభుత్వ పథకాలు పటిష్టంగా అమలు చేయాలి - నిరుపేదలకు ప్రభుత్వ పథకాలు అందేలా చూడాలి - రాష్ట్రస్థాయిలో జిల్లాకు మంచి పేరు తేవాలి**




సంగారెడ్డి, మేజర్ న్యూస్ ప్రతినిధి...నూతన సంవత్సరం 2025 లో జిల్లా అధికారులు, ఉద్యోగులు పెట్టింపు ఉత్సాహంతో పని చేయాలని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అన్నారు. గురువారం నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలపడానికి కలెక్టర్ వద్ద కు వచ్చిన అధికారుల ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడారు. గత సంవత్సరం కంటే అధికారులు మెరుగ్గా పనిచేయాలని, ప్రభుత్వ పథకాలను అర్హులైన పేదలకి అందేలా చర్యలు చేపట్టాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. రాష్ట్రస్థాయిలో జిల్లాకు మంచి పేరు తెచ్చేలా అధికారులు పనిచేయాలన్నారు. అధికారులు ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేసి జిల్లా అభివృద్ధికి పాటుపడాలని సూచించారు. ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపిన వారిలో జిల్లా స్థాయి వివిధ శాఖ ల అధికారులు, ఆర్డీవోలు, తాసిల్దారులు, టి ఎన్ జి ఓ నాయకులు, తదితరులు ఉన్నారు.

# శాసనసభ స్పీకర్‌ను కలిసిన దుబ్బాక నియోజకవర్గం

**కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి గారు**



దుబ్బాక అర్సి/సూర్య మేజర్ న్యూస్:హైదరాబాద్ మినిస్టర్ క్వార్టర్స్ లో తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ను గురువారం నాడు దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ డ్డి.మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు చెరుకు విజయ్ రెడ్డి (అమర్) సోలిపేట ప్రసాద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ జోక్యం లేనందునే అన్ని నేరాలు బయటకొస్తున్నాయి టిపిసిసి మెంబర్ దరిపల్లి చంద్రం



సిద్దిపేట:మేజర్ న్యూస్: గత ప్రభుత్వంలో బి.ఆర్.ఎస్ నాయకులు ఎన్నో కేసులను కప్పిపుచ్చడం వల్లే క్రైమ్ కేసులు తగ్గాయి కానీ బిఆర్ఎస్ ప్రభుత్వంలోనే క్రైమ్ ఎక్కువ జరిగిందని టీపీసీసీ మెంబర్ దరిపల్లి చంద్రం అన్నారు. గురువారం సిద్దిపేట జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో దరిపల్లి చంద్రం మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హయాంలో దిగ్విజయవంతంగా కొనసాగుతున్న కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో పెరుగుతున్న ఆదరణ చూసి ఓర్వలేకే బిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వంపై అసత్య ప్రచారాలు చేస్తున్నారన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో తనపై అక్రమంగా 23 కేసులు బనాయించారని గుర్తు చేశారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో పోలీసులు,చట్టం తమ పని తాము చేసుకుంటున్నాయని ఎలాంటి ప్రభుత్వ జోక్యం కానీ రాజకీయ ప్రమేయం కానీ లేదు కాబట్టే కేసులు పెరిగినట్టు కనిపిస్తుందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక క్రైమ్ పెరిగిందన్న బిఆర్ఎస్ నాయకుల మాటల్లో వాస్తవం లేదన్నారు. ఆర్టీసీ బస్సులో మహిళలకు ఉచిత ప్రయాణం కల్పించడం వల్ల ఎన్నో రోడ్డు ప్రమాదాలు,దారి దోపిడీలు తగ్గాయని అన్నారు. బిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వంపై ఎన్ని అసత్య ఆరోపణలు చేసినా ప్రజలు వాటిని నమ్మే స్థితిలో లేరన్నారు.

# రక్షణ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

మద్దూర్/మేజర్ న్యూస్: రక్షణ చట్టాలపై విద్యార్థిని విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని మద్దూర్ ఎస్సై షేక్ మహబూబ్ అన్నారు. గురువారం మద్దూరు మండలంలోని రేబర్తి జిల్లా పరిషత్ పాఠశాలలో రక్షణ చట్టాలపై సైబర్ నేరాలపై గుడ్ టచ్ బ్యాడ్ టచ్ గంజాయి ఇతర మత్తు పదార్థాలపై ఈవిటీజింగ్ చట్టాలపై హుస్నాబాద్ షి టీం బృందంతో కలిసి అవగాహన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లిదండ్రుల కష్టాన్ని గుర్తుంచుకొని కష్టపడి చదివి ఉన్నత ఉద్యోగాలు సాధించాలన్నారు. విద్యార్థి దశ చాలా కీలకమని సరైన మార్గంలో వెళ్లేవారు ఉన్నత స్థితికి వెళ్తారన్నారు. గ్రామాలలో అపరిచిత వ్యక్తులను నమ్మవద్దన్నారు. విద్యార్థి దశలో చెడు వ్యసనాలకు అలవాటు పడి బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ వరదరాజు, హుస్నాబాద్ షీ టీం హెడ్ కానిస్టేబుల్ సదయ్య, మహిళా కానిస్టేబుల్ ప్రశాంతి, కానిస్టేబుల్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.




# పకడ్బందీగా ఇందిరమ్మ ఇంటింటి సర్వే నిర్వహణ



దుబ్బాక ఆర్సీ/సూర్య మేజర్ న్యూస్: దుబ్బాక పురపాలకలోని 20 వార్డుల్లో పకడ్బందీగా అత్యంత పారదర్శకంగా ఇందిరమ్మ ఇంటింటి సర్వే కొనసాగుతుందని దుబ్బాక పురపాలిక కమిషనర్ కళ్యాణం రమేష్ కుమార్ తెలిపారు. గురువారం పురపాలకలోని 6, 7, 8, 9, 10, 11 వార్డుల్లో జరుగుతున్న ఇందిరమ్మ ఇంటింటి సర్వేను ఆయన స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పురపాలికలో నేటి వరకు దాదాపు 90% ఇందిరమ్మ ఇంటింటి సర్వే పూర్తయిందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి వార్డులో ఇప్పటికే పూర్తయిన ఇందిరమ్మ ఇంటింటి సర్వేకు సంబంధించి ఐదు శాతం సర్వే వివరాలను మరోసారి పునః పరిశీలన చేస్తున్నట్టు తెలిపారు. మరో మూడు రోజుల్లో పురపాలికలో ఇందిరమ్మ ఇంటింటి సర్వే 100% పూర్తికానున్నట్లు తెలిపారు. సర్వేలో ఎలాంటి తప్పులు దొర్లకుండ అత్యంత జాగ్రత్తగా సర్వే నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆయన వెంట ఇన్చార్జి పారిశుద్ధ్య అధికారి దిలీప్ వార్డు ఆఫీసర్ మల్లికార్జున్ పుర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# డి,టి,ఎఫ్ టీచర్స్ ఫెడరేషన్ క్యాలెండర్ ఆవిష్కరణ




మద్దూర్/మేజర్ న్యూసు: మద్దూరు మండలంలోని రేబర్తి పాఠశాలలో డిటిఎఫ్ టీచర్స్ ఫెడరేషన్ యూనియన్ మండల కమిటీ ఆధ్వర్యంలో 2025 నూతన క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమాన్ని గురువారం చేపట్టారు. ఈ కార్యక్రమానికి మండల విద్యాధికారి ఎంఈఓ వరదరాజు హాజరై క్యాలెండర్ ను ఆవిష్కరించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయ సమస్యల పట్ల నిత్యం పోరాటం చేసే సంఘం డిటిఎఫ్ అన్నారు. ఉపాధ్యాయ సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించడంలో తన వంతు కృషి చేస్తానన్నారు. డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ వృత్తి నిబద్ధత సామాజిక బాధ్యతగా నిర్వర్తిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో డిటిఎఫ్ మండల బాధ్యులు మల్లేశం, నరసింహులు, రాములు, ఉపాధ్యక్షులు చంద్రబాను, కిష్టయ్య, ఉపాధ్యాయులు సంపత్, జయశ్రీ, శిరీష, రవి, చంద్రారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, ప్రశాంత్, కవిత, కనకయ్య, భాస్కర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి ప్రదాత రైతు బాందవుడు స్వర్గీయ మాజీ మంత్రి చెరుకు ముత్యంరెడ్డి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

### రైతు బాంధవుడు అభివృద్ధి ప్రదాత పేదల పెన్నిధి చెరుకు ముత్యం రెడ్డి

### దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామి గౌడ్

దుబ్బాక అర్సి/ అక్బర్ పేట భూంపల్లి మేజర్ న్యూస్: మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బుధవారం రోజున మాజీ మంత్రివర్యులు చెరుకు ముత్యంరెడ్డి 80వ జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించిన అక్బర్ పేట భూంపల్లి మండల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఈ సందర్భంగా దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామి గౌడ్ భూంపల్లి భీమ్ రావు మాట్లాడుతూ స్వతహాగా చెరుకు ముత్యం రెడ్డి రైతులు పడే కష్టాలను చూసి ప్రభుత్వం నుండి ప్రోత్సాహకాలు సహాయ సహకారాలు అందించారని తెలిపారు. రైతులకు కరెంటు కష్టాలు తొలగించి సబ్సిడీలు అందించి నూతన వ్యవసాయ పద్ధతులను తీసుకువచ్చి రైతులకు అధిక దిగుబడి లాభాలు వచ్చే విధంగా చేశారని తెలిపారు. దుబ్బాక నియోజకవర్గం ను అన్ని రంగాల్లో అభివృద్ధి పరిచారని తెలిపారు. నిరంతరం ప్రజల మధ్య ఉండి వారి కష్టసుఖాల్లో పాలుపంచుకొని నిస్వార్థ ప్రజా నాయకుడిగా గుర్తింపు తెచ్చుకున్నారని తెలిపారు. చెరుకు ముత్యం రెడ్డి. రైతు బాంధవుడుగా అభివృద్ధి ప్రదాతగా పేదల పెన్నిధిగా చిరస్థాయిగా ఈ రాష్ట్రంలో దుబ్బాక నియోజకవర్గం లో నిలిచిపోయారని ఈ సందర్భంగా దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామి గౌడ్ తెలిపారు. ఈ మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు




కూతురి సుమలత మండల ఫిషర్మెన్ అధ్యక్షులు అన్నబోయిన చంద్రశేఖర్ మాజీ సర్పంచ్లు గుండా శంకర్ పూజారి నారాయణ మాజీ ఎంపీటీసీ పాతూరి శ్రీనివాస్ గౌడ్ ఎస్సీ సెల్ మండల ఉపాధ్యక్షులు పల్లె అనిల్ గ్రామ శాఖ అధ్యక్షులు కూతురి చందు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బాల్తే వెంకటేశం ఎల్లన్న గారి సురేందర్ రెడ్డి ఉత్తం నరేష్, కడవెరుగు నాగరాజు మారి దుబ్బరాజు జీడిపల్లి రమేష్, పోతారం నవీన్ తిప్పనబోయిన స్వామి తిప్పనబోయిన యాదయ్య నిజాముద్దీన్ తిప్పనబోయిన పున్నవ్వ, తిప్పనబోయిన విజయ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయిలో సిల్వర్ మెడల్ సాధించిన రష్మిత రెడ్డి





సిద్దిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్: జిల్లా హోంగార్డ్ అధ్యక్షుడు నరేందర్ రెడ్డి కూతురు రశ్మిత రెడ్డి ఆర్చరీ లో స్టేట్ లెవెల్ లో సిల్వర్ మెడల్ సాధించింది. సీఎం స్పోర్ట్స్ కప్ లో భాగంగా జిల్లాస్థాయిలో నిర్వహించిన పోటీలలో రాష్ట్రస్థాయికి ఎంపిక కావడం జరిగింది, సిల్వర్ మెడల్ సాధించినందుకు పోలీస్ అధికారులు మరియు తెలంగాణ స్పోర్ట్స్ స్కూల్ కోచ్ రవిశంకర్ గురువారం రోజున పత్రికా ముఖంగా ఆమెను అభినందించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ చదువుతో పాటు వారు మక్కువ ఉన్న రంగంలో కూడా తల్లిదండ్రులు పిల్లలను ప్రోత్సహించాలని సూచించారు.కృషి ఉంటే మనుషులు రుషులౌతారంటూ కొనియాడారు. భవిష్యత్తులో విద్యార్థులు మంచి భావి భారత పౌరులుగా ఎదగడానికి బాల్యం నుంచే వారికి తగిన సలహాలు అందించాలని తెలిపారు.భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.

## కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి యువత కృషి చేయాలి

### రానున్న స్థానిక సంస్థ ఎన్నికల్లో సత్తా చాటాలి

### తెలంగాణ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ జక్కిడి శివచరణ్ రెడ్డి



దుబ్బాక ఆర్సి/సూర్య మేజర్ న్యూస్: కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి యువత కృషి చేయాలని తెలంగాణ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ జక్కిడి శివచరణ్ రెడ్డి పిలుపునిచ్చారు.గురువారం హైదరాబాద్ లోని మహాత్మ జ్యోతిరావు పూలే ప్రజా భవన్ లో తెలంగాణ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ జక్కిడి శివచరణ్ రెడ్డి భారీ మెజార్టీతో గెలిచిన సంధర్బంగా దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ యూత్ ఉపాధ్యక్షులు కరాటే మాస్టర్ బురాని శ్రీకాంత్, దుబ్బాక మున్సిపల్ యూత్ ఉపాధ్యక్షులు కడవెరుగు గోపి మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు.అనంతరం నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సంధర్బంగా దుబ్బాక నియోజకవర్గ ఉపాధ్యక్షులుగా గెలుపు పొందిన కరాటే మాస్టర్ బురాని శ్రీకాంత్ ని శాలువాతో సత్కరించి అభినందించారు. యువత రాజకీయాల్లో రాణించి రానున్న స్థానిక సంస్థ ఎన్నికల్లో పార్టీ బలోపేతానికి కృషి చేయాలన్నారు.యువతకు ఎల్లప్పుడూ తన సహాయ,సహకారాలు ఉంటాయని పేర్కొన్నారు.

## కడవేర్గులో ఘనంగా కొమ్మూరి పుట్టిన రోజు వేడుకలు



చేర్యాల మేజర్ న్యూస్ : చేర్యాల మండలం కడవేరుగు గ్రామంలో జనగామ డిసిసి అధ్యక్షులు నియోజకవర్గ ఇన్చార్జ్ కొమ్మూరి ప్రతాపరెడ్డి గారి జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేయడం జరిగింది.గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొని వారికి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది

